**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

TGTEL/25/A0977

# తొవ్వ

స్వగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## రేవంత్.. తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్!

**2016లో బనకచర్ల రాసిచ్చామంటూ మాపై అబద్ధాలు**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తిన హరీశ్**

**హైదరాబాద్, జూలై 2:** ప్రజాభవన్ వేదికగా చంద్రబాబు, రేవంత్‌రెడ్డి మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని మాజీ మంత్రి హరీశ్ ఆరోపించారు. అప్పుడే బనకచర్లకు పునాది పడిందన్నారు. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించడంలో భాగంగానే రేవంత్‌రెడ్డి తెలంగాణ నీటి ప్రయోజనాలకు మరణశాసనం రాసి.. ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం పాటుపడిన కేసీఆర్ వాటర్ మ్యాన్ అయితే.. రేవంత్‌రెడ్డి 'వాటా మ్యాన్' అని హరీశ్ విమర్శించారు. 'తెలంగాణ ద్రోహుల జాబితాలో మొదటి పేరు నీదే. అదృష్టం కలిసొచ్చి సీఎం అయ్యావు. ఐదేళ్లు మంచిగా పనిచెయ్యి. రాష్ట్ర ద్రోహిగా మిగలకు' అంటూ సీఎంకు హితవు పలికారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్ అని.. ఆ వైరస్‌కు విరుగుడు బీఆర్ఎస్ అనే టీకా మాత్రమేనని చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్ మీడియాతో మాట్లాడారు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6న జరిగిన సమావేశంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి మధ్య చీకటి ఒప్పందం జరిగిందన్నారు.

సంపుటి : 1 | సంచిక : 326 | గురువారం 03-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## కొవిడ్ టీకాలు పూర్తి సురక్షితం

**ఆకస్మిక మరణాలతో**

**వాటికి సంబంధం లేదు: కేంద్రం**



న్యూఢిల్లీ, జూలై 2: వయసుతో సంబంధం లేకుండా ఉన్నట్టుండి గుండెపోటుతో పలువురు మృత్యువాత పడుతున్న ఘటనలు ఇటీవల తరచూ జరుగుతున్నాయి. క్రికెట్ ఆడుతూ, పెళ్లి ఊరేగింపులో నృత్యం చేస్తూ, వేదికపై పాట పాడుతూ... ఇలా ఎక్కడి వాళ్లు అక్కడే కుప్పకూలిపోయి క్షణాల్లోనే ప్రాణాలు వదిలేస్తున్నారు. కరోనా తర్వాతే ఈ తరహా మరణాలు ఎక్కువ కావడంతో వారు తీసుకున్న కొవిడ్ టీకాలే దీనికి కారణమని ప్రచారం సాగుతోంది. మరోవైపు కర్ణాటకలోని హాసన్ జిల్లాలో గత 40 రోజుల్లోనే 24 మంది గుండె సంబంధిత సమస్యలతో హఠాత్తుగా మృతిచెందడంతో వ్యాక్సిన్ ప్రభావంపై ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. దేశంలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు, కొవిడ్-19 టీకాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. పలు జాతీయ వైద్య సంస్థలు నిర్వహించిన పరిశోధనల్లో సైతం ఇదే విషయం నిర్ధారణ అయిందని తెలిపింది. 'కొవిడ్ అనంతరం ప్రత్యేకించి 18 నుంచి 45 ఏళ్ల వయసున్న వారిలో ఆకస్మిక మరణాలకు గల కారణాలపై ఐసీఎంఆర్, ఎన్‌సీడీసీ పరిశోధనలు చేశాయి. కొవిడ్ టీకాకు, ఈ మరణాలకు ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేదని ఈ అధ్యయనాల్లో తేలింది. భారత్‌లోని కొవిడ్ టీకాలు సురక్షితమైనవని పరిశోధనలు ధ్రువీకరించాయి. కొవిడ్ తదనంతర ఇబ్బందులతో పాటు జన్యుపరమైన సమస్యలు, జీవనశైలి, గతంలో ఉన్న అనారోగ్యం వంటివి కూడా కార్డియాక్ అరెస్టుకు దారితీసి ఉండొచ్చని అధ్యయనాల్లో వెల్లడైంది' అని కేంద్రం వివరించింది.

# కడసారి చూపూ దక్కని ఘోరం!

**మూడు రోజులైనా ఆచూకీ లభించని పది మంది**





**సంగారెడ్డి, జూలై 2 :** సిగాచి పరిశ్రమ దుర్ఘటనలో ఆత్మీయులను కోల్పోయిన వారికి కడసారి చూపూ దక్కని వేదన వర్ణనాతీతంగా మారింది. గల్లంతైన వారిలో పది మంది ఆచూకీ దొరకని పరిస్థితి నెలకొంది. ప్లాంటులోని డ్రయర్‌కు సమీపంలో పనిచేస్తున్న ఆ పది మంది మంటల ఉధృతితోపాటు రసాయనాల ప్రభావంతో ఎముకలు సైతం బూడిదైపోయి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక పూర్తిగా కాలిపోయి మాంసపు ముద్దలుగా మారిన మరో 20 మందికిపైగా మృతదేహాల గుర్తింపులోనూ జాప్యం జరుగుతోంది. ప్రమాదం జరిగి మూడు రోజులైనా తమవారి జాడ లేక.. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆచూకీ చెప్పాలంటూ బుధవారం పరిశ్రమ వద్ద ఆందోళనకు దిగారు. మృతులు, గల్లంతైన వారి విషయంలో ప్రభుత్వం, కంపెనీ ప్రతినిధులు ఒక్కో లెక్క చెబుతుండటం గందరగోళానికి దారితీస్తోంది.

**ప్రత్యేకంగా గాలింపు చేపట్టినా..**

ప్రమాదంలో ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం బుధవారం ఘటనా స్థలిలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలు.. శిథిలాల్లో గాలించాయి. అదనపు వాహనాలను, పరికరాలను తెప్పించి సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను టిప్పర్లతో ఖాళీ ప్రదేశాలకు తరలించి, మృతదేహాల అవశేషాల కోసం వెతుకుతున్నట్టు తెలిసింది. బుధవారం ఒకరి చెయ్యి బయటపడగా మార్చురీకి తరలించారు. మంగళవారం రాత్రి నుంచీ కురుస్తున్న వర్షంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

**మరణాలపై తికమక..**

మంగళవారం ఉదయం మృతుల సంఖ్య 36కు చేరిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదే రోజు సాయంత్రం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఘటనా స్థలిని పరిశీలించారు. 46 మంది వరకు చనిపోయినట్టు అధికారుల ద్వారా తెలిసిందని చెప్పారు. బుధవారం ఉదయం సిగాచి పరిశ్రమ యాజమాన్యం 40 మంది మృతిచెందారని ప్రకటించింది. రాత్రి సంగారెడ్డి కలెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో మృతుల సంఖ్య 38 అని ఉంది. మరోవైపు పోస్టుమార్టం గదికి 45కు పైగా మృతదేహాల నమూనాలు వచ్చినట్టు చర్చ జరుగుతోంది. కాగా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో పదిమంది పరిస్థితి విషమంగా ఉందని, అందులోనూ ఆరుగురు వెంటిలేటర్లపై ఉన్నారని సమాచారం. మరో ఆరుగురి శరీరాలు 70శాతానికి పైగా కాలిపోయాయని, వారిని మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించాలని వారి బంధువులు కోరుతున్నారు. సిగాచి పరిశ్రమ నిర్వహణ తీరు, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో కర్మాగారశాఖ, బాయిలర్స్ విభాగం, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. బాధ్యులపై వేటు వేయడానికి ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, సిగాచి దుర్ఘటనలో మృతిచెందిన తమ రాష్ట్ర కార్మికులు, క్షతగాత్రుల కోసం ఒడిశా అధికారుల బృందం బుధవారం పాశమైలారం చేరుకుంది.

## గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే: ట్రంప్



టెహ్రాన్/వాషింగ్టన్, జూలై 2: హమాస్ నాయకులు, క్యాడర్ లక్ష్యంగా గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్.. 60 రోజుల పాటు కాల్పుల విరమణకు అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమ సంస్థ 'ట్రూత్ సోషల్'లో ఓ పోస్టు చేశారు. "కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. అన్ని వైపుల నుంచి సంప్రదింపులు జరుపుతున్నాం. ఈ యుద్ధాన్ని ముగించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. అయితే.. కాల్పుల విరమణ ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే విషయాన్ని చెప్పలేదు. శాంతి చర్చలకు సహకరించిన ఖతార్, ఈజిప్ట్ వర్గాలను ఆయన అభినందించారు.

## ఐదేళ్లూ నేనే ముఖ్యమంత్రి

**సిద్దరామయ్య**

**ఆయనకు మద్దతివ్వడం తప్ప మరో దారి లేదు: డీకే**



**బెంగళూరు, జూలై 2 :** నాయకత్వ మార్పుపై ఊహాగానాలు జోరందుకున్న నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్య స్పందించారు. చిక్కబళ్లాపురలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని, ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టంచేశారు. బీజేపీ నేతలు అబద్ధాలు చెప్పడంలో దిట్టలని, నిజాలు చెప్పడం వారికి తెలియదని విమర్శించారు. తన నాయకత్వంపై పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదని చెప్పారు. పార్టీ కోసం శ్రమించిన డీకే శివకుమార్‌ను గుర్తించి, ఆయనను సీఎం చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు కదా అని మీడియా ప్రశ్నించగా.. అందరూ ఎంతో కష్టపడ్డారని, తాను ఒంటరివాడిని కాదని సిద్దరామయ్య పేర్కొన్నారు. మరోవైపు, సిద్దరామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు మరో మార్గం లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టంచేశారు. చిక్కబళ్లాపుర జిల్లా నందిహిల్స్‌పై జరుగుతున్న క్యాబినెట్ మీటింగ్‌కు హాజరయ్యే సమయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను సిద్దరామయ్యకు అండగా ఉండి సహకరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఓవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రణదీపసింగ్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చలు కొనసాగిస్తుండగానే డీకే శివకుమార్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది.

## యూరియా కొరత తీర్చండి

**నెలవారీ కేటాయింపుల మేరకు ఇవ్వండి**

**కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల లేఖ**



హైదరాబాద్, జూలై 2

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతు లు ఇబ్బందులు పడుతున్నారని, నెలవారీ కేటాయింపుల ప్రకా రం రాష్ట్రానికి సరఫరా చేయాలని కేంద్రా న్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఇప్పటికే పలుమార్లు లేఖలు రాసిన తుమ్మల... తాజాగా బుధవారం మరోసారి కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కు లేఖలు రాశారు. వానాకాలం సీజన్ ప్రారంభమై ఇప్పటికే నెల రోజులు పూర్తయిందని, యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో కలిపి రాష్ట్రానికి 5 లక్షల టన్నుల యూరియా కేటాయించినా... కేవలం 3 లక్షల టన్నులు మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని ఈ తరుణంలో.. కిషన్‌రెడ్డి, సంజయ్ చొరవ తీసుకొని రాష్ట్రానికి యూరియా కోటాను తెప్పించాలని విజ్ఞప్తి చేశారు. జూలై నెలలో కేటాయించిన 97 వేల టన్నుల యూరియాను ఓడరేవుల నుంచి రాష్ట్రానికి సరఫరా చేయాలని కోరారు. అదేక్రమంలో రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నుంచి యూరియా కేటాయింపులను 30,800 టన్నుల నుంచి 60 వేల టన్నులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. గత మూడు నెలల్లో వచ్చిన లోటును భర్తీ చేయటానికి అదనపు కేటాయింపులు చేయాలని కోరారు. కాగా, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ చేయటానికి రూ.33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

## ఫార్మాసిటీ భూముల్లో కాంగ్రెస్ నేతల దోపిడీ

**రైతన్నల ఇండ్ల స్థలాలూ వదల్లేదు: కేటీఆర్**

**హైదరాబాద్, జూలై 2:**

హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో కాంగ్రెసపార్టీ నేతలు దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల్లా వాలి దోచుకుంటున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలోతొక్కిన ముఖ్యమంత్రి.. తమపార్టీ నేతలతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెసనేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దుచేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామన్న హామీ ఏమైంది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతులకు నష్టపరిహారంగా దక్కాల్సినదాన్ని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీశారు.




## రాష్ట్రంలో ఈ నెలంతా వర్షాలే !

**దేశ వ్యాప్తంగానూ అదే పరిస్థితి**

**రాష్ట్రంలో మరో 5 రోజులు**

**వానలు:వాతావరణ శాఖ**




హైదరాబాద్, జూలై 2: రాష్ట్రంలో ఈ నెల (జూలై)లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) బుధవారం వెల్లడించింది. అలాగే దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని తెలిపింది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉండే సూచనలున్నాయని వెల్లడించింది. అయితే, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణపై నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం మహబూబాబాద్, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిలాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్లు వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం సగటు వర్షపాతం 2 సెంటీమీటర్లు నమోదైనట్లు తెలిపింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని పేర్కొంది. 7 వరకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

## వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది

**క్షతగాత్రులకు మెరుగైన చికిత్స**

**13 మంది ఆచూకీ లభించాల్సి ఉంది**

**బాధితులను పరామర్శించిన మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర**



**హైదరాబాద్, జూలై 13:** సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. బుధవారం పీసీసీ ఆధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, వైద్యారోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ఆమె పాశమైలారంలోని పరిశ్రమ సంఘటన ప్రాంతాన్ని సందర్శించి బాధిత బంధువులతో మాట్లాడారు. అంతకుముందు పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆస్పత్రి, ధ్రువ ఆస్పత్రి, మాదీనగూడ ప్రణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ.. ఇప్పటికే బాధితులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, మంత్రులు ఘటనపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. పేలుడు ఘటనను ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని బాధ్యులను వదిలే ప్రసక్తి లేదన్నారు. మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని, 13 మంది ఆచూకీ లభించలేదన్నారు. 11 మంది మృతదేహాలను అప్పగించామని, ఎఫ్ఎసఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 13 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులున్నారు. కాగా, ప్రమాదంపై విచారణకు ఆదేశించాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యానిది తప్పు అని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మరణించిన కుటుంబాలను ఆదుకోవాలి

**- బిబిరసాయన కంపెనీలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి**

**- బిబిమరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**

**- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్,**

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి జూలై 2,**



ఇటీవల సిగాచి రసాయన పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుని మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలో రసాయన పరిశ్రమలో పేలుడు దాటికి మరణించిన కుటుంబాలను ఆదుకొని కుటుంబ%శీ% లోని ఒకరికి ఉద్యోగం తో పాటు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రసాయన పరిశ్రమ కంపెనీల పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. పేలుడు దాటికి గాయపడిన వారిని కార్పొరేట్ హాస్పిటల్లో చేర్చి మెరుగైన వైద్యం చేయించాలని కోరారు. ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మృతుల కుటుంబాలకు గిరిజన సామాన్య వేదిక అండగా ఉంటుందని తెలిపారు.

# క్షణకావేశంలో ఆత్మహత్యలు పరిష్కారం కాదు

**బిబిభర్త తాగుబోతు అని పురుగుల మందు తాగిన యువతీ - సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నగేష్,**




**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి (సీరోలు) 2,**

నేటి సమాజంలో ప్రజలు క్షణకావేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం పరిష్కారం కాదని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నగేష్ అన్నారు. బుధవారం సిరోలు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మండలంలోని రేకుల తండా లో ఇస్లావత్ సోనియా, తన భర్త ఏ పని చేయ కుండా తాగుతూ కుటుంబాన్ని పట్టించుకోకుండా ఇంట్లో గొడవ పెడుతుండడంతో సోనియా పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా వెంటనే కుటుంబ సభ్యులు మహబూబాబాద్ లోని ధరణి హాస్పిటల్ లో చేర్పించగా నేడు ఆమె మరణించినట్లు సోనియా తండ్రి తేజావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. బి క్షణికావేశంలో ఆత్మహత్య అనే పని సత్ప్రవర్తన కాదని సమాజంలో బతికేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు. కనిపించిన తల్లిదండ్రుల కడుపుకోతకు గురి చేయవద్దని ఆయన కోరారు. మండలంలో కొన్ని గ్రామాలలో అవేర్నెస్ ప్రోగ్రాం లో ఏర్పాటు చేస్తున్న కూడా ప్రజల్లో మార్పు రాకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెల శంకుస్థాపన

**తొవ్వ,గార్ల జూలై 02బీ**

గార్ల మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో భాగంగా బుధవారం నాడు గార్ల మండలం పినిరెడ్డిగూడెం , గోపాలపురంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దూడ పంగు శ్రీనివాస్ రావు మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల గా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం పోరాటం చేసి విజయం సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావంలో అడుగు పెడుతున్నామని ఆయన అన్నారు. మాదిగ జాతి యావత్తు ఒకటిగా నిలిచి విద్య, ఉద్యోగ, ఉపాధి లోను అత్యున్నత స్థితికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, పిని రెడ్డిగూడెం గ్రామ



అధ్యక్షులు వంగూరు వెంకన్న, వంగూరు సాయిలు, వంగూరి ఇద్దయ్య, దూడపంగూ వెంకన్న, మల్లెల లాలు, చింతా ఉపేందర్,మల్లెల వెంకన్న, మల్లెల శ్రీకాంత్ , దూడ పంగూ లక్ష్మి, ఇమ్మడి సిద్దు, గోపాలపురం గ్రామం నాయకులు కాంపాటి వెంకన్న, నారపంగు వెంకటరమణ, కాంపాటి లక్ష్మి, నారపంగు నాగయ్య, కాంపాటి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం

**-కాంగ్రెస్ నాయకులు సంపత్ యాదవ్**

**బయ్యారం,తోవ్వ,జులై 2.**



కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యడంతో పేదల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని కాంగ్రెస్ నాయకులు వీరబోయిన సంపత్ యాదవ్,కవిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గంగ బజర్ లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను సందర్శించిన సందర్భంగా సంపత్ యాదవ్, కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రూపాయల రుణమాఫీ,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్,ఉచిత కరెంటు,ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,సన్నబియ్యం పంపిణీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్ష లు,సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబా నికి అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డీమ్డ్ యూనివర్సిటీలతో
# పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం

**పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్**

**డీమ్డ్ యూనివర్సిటీలను తక్షణమే ప్రభుత్వాలు రద్దు చేయాలి.**

**తొవ్వ, నెల్లికుదురు, జూలై 02**



డీమ్డ్ యూనివర్సిటీల వలన పేద విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, ఈ వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరగాని బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూప్రస్తుతం డీమ్డ్ యూనివర్సిటీలు కేవలం ధనవంతుల పిల్లలకు మాత్రమే ఉన్నత విద్యను అందుబాటులోకి తెస్తున్నాయని, అధిక ఫీజులు, పారదర్శకత లేని ప్రవేశ ప్రక్రియల కారణంగా నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించకుండా అడ్డుకుంటున్న డీమ్డ్ యూనివర్సిటీల వ్యవస్థ సమాజానికి శాపంగా మారింది," అని ఆయన అన్నారు. సామాన్య ప్రజల పిల్లలు నాణ్యమైన విద్యను పొందే హక్కును డీమ్డ్ యూనివర్సిటీలు కాలరాస్తున్నాయని, దీనివల్ల ఆర్థిక అంతరాలు మరింత పెరుగుతున్నాయని ఆరోపించారు. విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలని, కానీ డీమ్డ్ యూనివర్సిటీలు ఈ ఆశయాన్ని నీరుగారుస్తున్నాయని స్పష్టం చేశారు. అందుకే, విద్యారంగంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని నెలకొల్పడానికి డీమ్డ్ యూనివర్సిటీల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల పిల్లలకు కూడా ఉన్నత విద్యను అందించేలా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని, ఉన్నత విద్యాసంస్థల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చింది. ఈ డిమాండ్ నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను
# ప్రజలకు వివరించండి

**-స్థానిక సమరానికి సిద్ధం కండి.**

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండ నాగరాజు పిలుపు.**

**బయ్యారం,తోవ్వ,జులై 2.**



కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని,స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజు కాంగ్రెస్ యువ నాయకులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎలా సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు పలికి వారిని గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని,రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని,55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ 4వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# పాస్ పుస్తకాల కోసం రిలే నిరాహార దీక్షలు



**తొవ్వ, కేసముద్రం, జూలై 02:**

ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ మండలం లోని నారాయణపురం గ్రామ రైతులు గ్రామ బొడ్రాయి వద్ద బుధవారం రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని, పాలకులు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇవ్వడం తప్ప పనిలో మాత్రం ఫలితం లేకపోయిందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేక మా గ్రామంలోని రైతులకు ,రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పాలకులు స్పందించి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధరావత్ రవి, నరసింహారెడ్డి ,వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి, బీమా, హరి, కీమా, మల్లయ్య, లక్ష్మణస్వామి, రవీంద్ర చారి, లక్ష్మణ్ , భాషా, శ్రీను,బ్రహ్మ చారి, రాణి,శ్రీ లత, అనిత, సరోజన, రాధ,నిర్మల, వసంత,రజిత,రఘునమ్మ తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి

## జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి:జులై 02**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ"700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని జిల్లా స్వర్ణకార సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో సంఘం నాయకులు కన్నె కంటి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి మా స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి,చోల్లేటి చంద్రశేఖర్ చారి మారోజు రాఘవాచారి శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**తొవ్వ,కేసముద్రం, జూలై 02:**
ఈ నెల 6న కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు మిగతా ప్రజా ప్రతినిధులు రానున్న నేపథ్యంలో బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సభ స్థలాన్ని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6న కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే బహిరంగ సభను అధిక సంఖ్యలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రానున్న ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలి..**

మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్తలేదంటూ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని , రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు అమలుపరుస్తుందని గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు నోరు విప్పి చెప్పకుంటే మీకే నష్టం వాటిల్లుతుందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్లి ఓటు అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంతరావు ,ఎండి ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగి,రి సంకెపల్లి నారాయణరెడ్డి, గుగులోత్ వీరన్న, పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ ,గొల్లపల్లి మహేందర్, నరేటి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు


**యాదగిరి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూలై 02బీ**
వాన కాలం సమీపిస్తున్నందున నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రామన్నపేట మండలంలోని ఉత్తటూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తి చేసినందుకు లబ్ధిదారులను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. వర్షాలు పడుతున్నందున ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇండ్లకు అవసరమైన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.ఎంత తొందరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ



చేస్తుందన్నారు. అనంతరం రామన్నపేట మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన కళ్ళెం. బిచ్చవమ్మ కు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం లో బాగంగా ఈ రోజు ఆమె ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎమ్మార్వో శాస్త్రీ, ఎం.పి.డి.ఓ యాకుబ్ , సంబంధిత అధికారులు ఉన్నారు.

# వారు వచ్చినప్పుడే ఆఫీస్ టైం వారు చేసిందే పని

## మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఉద్యోగుల తీరు - సమయపాలన పాటించని ఉద్యోగులు



**తొవ్వ ప్రతినిధి ,జులై 02:**
జిల్లా ఉద్యోగులు అంత ఒకే చోట ఉంటే ప్రజలకు అందుబాటులో ఉంటారని సమయపాలన వృధాకాకూండా పనులు వేగంగా జరుగుతాయని ఆశించిన,గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నూతన కలెక్టరేట్ ఐ డి ఓసి భవనాలు ఏర్పాటు చేసి అధునాతన హంగులతో ,ఫర్నిచర్ , ఏసీ ఇతర ఆధునిక సౌకర్యాలు ఏర్పాటుచేశారు . ఇది ఇలా ఉంటే ఇంత చేసిన ప్రభుత్వం ప్రజా సమస్యల తీరులో మార్పు లేదు . జిల్లాలోని సుమారు 30 పైచిలుకు శాఖలు 500 పైచిలుకు ఉద్యోగులు వున్నారు . అన్ని శాఖల ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన తాము వచ్చి నప్పుడే ఆఫీస్ టైం.... "మేము చేసిందే పని ... మేము వెళ్ళినప్పుడే ఆఫిస్ క్లోసింగ్ టైం ".అంటూ ఉద్యోగుల తీరు స్పష్టంగా తెలుస్తుంది. జిల్లా కలెక్టర్ ఇతర శాఖల హెచ్ ఓ డి లు కార్యాలయ బాస్ లు సమయానికి వచ్చిన కింద ఉద్యోగులు మాత్రం ఉదయం 12 అయిన కార్యాలయాలకు మాత్రం రావడం లేదు , పై అధికారులు ఏమైనా ఫైల్ కావాలన్నా కింది ఉద్యోగులు రావాల్సిందే కొన్ని శాఖల ఉద్యోగులు ఆఫీస్ అంత నాదే అనీ తీరులో ఆఫీస్ బీరువాలకు కంప్యూటర్లకు తాళాలు వేసుకొని వెళుతున్నారు . ఇక ఉద్యోగులు షటిల్ సర్వీస్ లు లేకుండా పనిచేసిన చోట ఉండాలని స్పష్టంగా ఆదేశాలు వున్నా ఉద్యోగులు మాత్రం షటిల్ సర్వీస్ చేస్తున్నారు .వరంగల్ ,ఖమ్మం నుంచి వస్తూ తాము వచినప్పుడే నప్పుడే ఆఫీస్ టైం లా వ్యవహరిసున్నారు . ఓ పక్క కలెక్టరేట్ లో ప్రతి సోమవారం ప్రజావాణి జరుగుతూన్నా జిల్లా పాలనాధికారి ఇతర ఉన్నత అధికారులు సమావేశ మందిరం లో ప్రజల సమస్యల పిర్యాదులు స్వీకరిస్తున్న ఉద్యోగ్గులు మాత్రం తీరుబడిగా ట్రైన్ బస్ వచ్చినప్పుడే వస్తున్నారు (ఇటివల విజయవాడ హైదరాబాద్ 3 వ లైన్ పనులు జరుగుతున్న దరిమిలా ట్రైన్ లు సమయానికి రావడం లేదు) , దీనితో ఉద్యోగులు ఒక్కోసారి మధ్యాహ్నం ఒంటిగంటకు వచ్చి సాయంత్రం 4 గంటల లోపే వెళ్లడం గమనార్హం . అసలే గిరిజన జిల్లా చుట్టురా ఏజెన్సీ ప్రాంతాలు అక్షరాస్యత తక్కువ , ప్రజలు పనుల నిమిత్తం వస్తే కనీసం పట్టించుకునే ఉద్యోగి లేడంటూ గిరిజన ప్రజలు వాపోతున్నారు . ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు కృషిచేయడం లేదు జిల్లా ఉద్యోగుల తీరు తో ఆయాశాఖల ఉన్నత అధికారులు ఇబ్బందులు పడుతున్నారు శాఖల అధికారులు పనులు చేయాలంటే కింది స్థాయి ఉద్యోగుల మీదే ఆధార పడవలసి వస్తుంది వారేమో సమయానికి రారు , కార్యాలయ బీరువాలు కంప్యూటర్లకు తాళాలు వేసి ఉంటాయి ఇలా ఉంటే ఎలా అంటూ ప్రజలు ప్రశ్నింస్తున్నారు . ఇక మండల అధికారుల పరిస్థితి వర్ణనాతీతం ఒక ఉద్యోగి కార్యాలయంలో ఉండటం లేదు ఎప్పుడు వచ్చిన ఆ సారూ ఇప్పడే వెళ్లిండంటూ అధికారులు కింది స్థాయి సిబ్బంది చెబుతున్నారు. భూ భారతి తో రైతులు తాసిల్దార్ కార్యాలయాల్లో పడిగాపులు పడుతు ఓ పక్క వ్యవసాయ పనులు చేసుకోలేక ఇబ్బందులు పడుతూ గోస పడుతున్నారు .

**ప్రజలకు అందుబాటులో ఉందాం ..మన తీరు మార్చుకుందాం ...**

**ఉద్యోగ సంఘాల అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ ..**

జిల్లా ఉద్యోగులు ప్రజల సమస్యలు తీర్చడం లో ముందుండాలని అదేవిధంగా సమయ పాలనా పాటించడంలో , మార్పు చేసుకుందామని కార్యాలయ సమయం ఖచ్చితంగా అందుబాటులో ఉండి ఉద్యోగుల పని తీరు తో జిల్లా ప్రజలు అభివృద్ధి మార్పు తీసుకువద్దామని ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నార. బుధవారం తొవ్వ ప్రతినిధి ఆయనను సంప్రదించగా ఉద్యోగుల సమయ పాలనా మార్పు పై తప్పకుండా ఉద్యోగులమంతా మాట్లాడి సమయ పాలనా పాటిస్తామన్నారు .





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభం



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: జూలై 02**
నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుతో కలిసి బుధవారం అధికారులు ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఏఈ సురేష్ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి నిర్మాణ విధానాన్ని తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, నోముల ధనలక్ష్మి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవుల క్రాంతి,నోముల విష్ణు,సుర్వి అశోక్, గ్రామ నాయకులు ముత్యాల శివ, నోముల స్వామి,నోముల శివ,సుర్వి భాను, నోముల క్రిష్ణ, ఓర్సు తిరుమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మాతృశ్రీ ప్రభంజనం



**తొవ్వ, జూలై 2. చౌటుప్పల్ :**
బుధవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండవ,నాల్గవ,ఆరవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బొమ్మకంటి శ్రావణి (BSC -MPcs- ) 10/10 SGPA% సాధించగా...మరో 25 మంది పైగా విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ %SGPA% సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ..లక్ష్య సాధనకై నిత్యం కృషి చెయ్యాలని కోరారు. మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బిజెపి నూతన రాష్ట్ర రథసారధి

## రామచంద్రరావు ను కలిసిన బీజేవైఎం

## రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్



**తొవ్వ, నెల్లికుదురు, జూలై 02**
ఇటీవలె భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు ను హైదరాబాద్ తర్నాకలోని ఆయననివాసంలో మాజీ ఎంపీటీసీ, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ లాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి నూతన అధ్యక్షులుగా రామచంద్ర రావు ను నియమించడం ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తకి సంతోషకరమైన విషయం ఎందుకంటే వారు విద్యార్థి దశ నుంచే విద్యారంగ సమస్యల పైన ప్రశ్నించిన గళం గల నాయకుడు... తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి జాతీయవాదం కోసం పనిచేస్తున్న నికార్సైన నాయకుడు... అలాంటి నాయకుడి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు ప్రజా ప్రతినిధులు కాబోతున్నారు అని జోస్యం చెప్పారు. పార్టీని బలోపేతం చేయడం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు.

# బిఆర్ఎస్ నాయకుడిపై కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూలై, 02:**
కొత్తూరుగ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ కర్నే వెంకన్న గారిని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పరామర్శించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు నిన్న రాత్రి ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా భౌతిక దాడి చేయడం ఇలాంటి భౌతిక దాడులను సహించేది లేదని రౌడీయిజాని పెంచి పోషించే పార్టీ ని నాయకులకు రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వారు అన్నారు. కర్ణ వెంకన్న పై దాడి చేసిన వ్యక్తులు బుడిగ పాపయ్య, నాంచారి కుమార్ స్వామి, బైరబోయిన సురేష్, గోవింద్, ప్రవీణ్, దొందర బోయిన రవి అనే వ్యక్తులు దాడి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూష అశోక్, తక్కలపల్లి బాబురావు, సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ పోతరాజు కట్టయ్య, మండల కోటి మజ్జిగ రవి, ఎమ్మ రమేష్, తోట సాంబయ్య, తొగర్ శంకర్, కాని గంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల పేరుతో చందాల దందా

**అక్రమార్కులకు విరే అండ! - వ్యక్తులు వారే ! సంఘాలే వేరు!!**

**సభలు సమావేశాల పేరుతో వ్యాపారవేత్తలు, రాజకీయ పార్టీల నేతలు, అధికారుల వద్ద వసూల్లు !!**



**తొవ్వ, డెస్క్ , జూలై 02:**
అణగారిన వర్గాల ప్రజలతోపాటు మధ్యతరగతి ప్రజలకు సేవా కార్యక్రమాలు ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మభ్యపెడుతూ సాంఘిక సేవా ధార్మికసంస్థలు, ప్రజా సంఘాలు ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండానే ఏర్పాటు చేస్తూ చందాలు, పండగల మామూల్ల వసూళ్లకు పాల్పడుతున్న సంఘటనలు జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి, వివరాలు లోకి వెళ్తే ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సంఘాలను ఏర్పాటు చేస్తూ సభలు సమావేశాలు నిర్వహిస్తున్నామంటూ పారిశ్రామికవేత్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో ఏదో సందర్భంలో దిగిన ఫోటోలు చూపించడంతోపాటు వాట్సప్ డీపీలు పెట్టి,చందాలు వసూలు చేస్తూ నామమాత్రంగా నిర్వహిస్తూ నయా దందాకు కొంతమంది ప్రబుద్ధులు తెరలేపారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా సంఘాల పేర్లు మారుస్తూ, సమావేశాల పేర్లు మారుస్తూ గతంలో వసూళ్లకు పాల్పడిన వారే మళ్లీ వసూళ్లకు వస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు. అంతేకాకుండా ప్రాంతాలను మారుస్తున్న తీరు చెప్పకనే చెబుతున్నాయి సునాయాసంగా సంపాదించడమే మార్గంగా సంఘాలను ఎంచుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడుతుంన్నారని ఆయా పార్టీల నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆయా శాఖలలో విధులకు దుమ్మా కొడుతూ, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులకు అండదండగా ఉంటూ వారి వద్ద నుంచి సభలు సమావేశాల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు. జల్సాలకు కుటుంబ తగాదాలను ఆసరాగా చేసుకుని మాయ మాటలు చెబుతూ వారి వద్ద నుంచి కూడా ఎంతో కొంత సొమ్మును రాబడుతున్నారని, ఇది ఇలాగే జరగకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఉపముఖ్యమంత్రి

**ఈనెల 6న అంబేద్కర్ భవన శంకుస్థాపన చేయనున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**తొవ్వ,కేసముద్రం, జూలై 02:**కేసముద్రం మండలం మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 6 వ తారీఖున కేసముద్రం మండల కేంద్రానికి, విచ్చేయుచున్న, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు స్వాగతం పలుకుతూ,పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి కేసముద్రం తాసిల్దార్ గుండు వివేక్,డిప్యూటీ తాసిల్దార్ రాగం ఎర్రయ్య, సర్వేయర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాస్ రవి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా కేసముద్రం మండల కేంద్రంలోని దళిత గిరిజన బహుజనులకు అంబేద్కర్ వాదులకు సొంతం, గా అంబేద్కర్ భవన నిర్మాణం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఎంతోమంది దాతల ఆర్థిక సాయంతో స్థల సేకరణ చేసి అట్టి స్థలంలో భవనం నిర్మాణం చేయుట చేయుట కొరకు సహకరించిన, ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సంబంధిత ముఖ్య నాయకుల సహకారంతో అంబేద్కర్ యువజన సంఘం నాయకులపై ప్రేమ చూపుతూ అంబేద్కర్ భవన నిర్మాణాన్ని మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈనెల ఆరో తారీఖున ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరగబోతున్న శుభ సందర్భంలో కేసముద్రం మండల కేంద్రంలోని ఉన్న అన్ని గ్రామాల దళిత గిరిజన బహుజనలు అంబేద్కర్ వాదులు ఉద్యమ నాయకులు కవులు కళాకారులు మేధావులు దళిత సంఘాల నాయకులు అందరూ కూడా అంబేద్కర్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా ,అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, సోమారపు మదర్ ,మంద సాయి బాబా, అన్నేపాక వెంకన్న ,దండు శ్రీనివాస్ ,మిట్ట గడుపుల యాకయ్య ,జల్లే యాకాంబరం, జల్లంపల్లి శ్రీనివాస్ ,గద్దల యాక స్వామి, జన్ను కట్టయ్య ,అనిల్, జల్లంపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టానికి స్పందించని ఎంఈఓ

**తొవ్వ, ప్రతినిధి ఖానాపూర్, జులై 02:**
ఎంఈఓ కు ఆర్టీఐ వర్తించద ఇవ్వకున్నా చర్యలు తీసుకునేది ఎవరూ లేరనే నమ్మకమా అర్థం కావడం లేదని ఆర్టీఐ కార్యకర్త ఆవేదన వ్యక్తంచేశారు. ఖానాపురం మండల విద్యా వనరుల కార్యాలయంలో వివిధ వివరాల కోసం ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి సమాచార అధికారి అయిన ఎంఈఓ గడువు తీసినప్పటికీ ఎలాంటి సమాచారం ఇవ్వక పోగా కార్యాలయ ఉద్యోగులు సహాయం స్పందించడానికి నిరాకరించడం గమనార్హం. అడిగిన సమాచారం ఇవ్వకుండా జాప్యం చేయడం వెనుక మతలబు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత కోసం ఆర్టీఐ చట్టాన్ని అమలు చేయాలని నిబంధనలు చట్టం చెబుతున్నప్పటికీ కొందరు అధికారులు ఈ చట్టాన్ని అభాసు పాలు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. తాజాగా ఖానాపురం మండల విద్యా శాఖాధికారి కూడా ఆర్టీఐ దరఖాస్తులకు ఎలాంటి సమాధానం సమాచారం ఇవ్వకుండా , దరఖాస్తు దారుడికి చుక్కలు చూపిస్తున్నారు. ఈ విషయమై అప్పీలేట్ అధికారులను కూడా సంప్రదించగా ఎంఈఓ ద్వారా సమాచారం తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలుస్తుంది. అడిగిన సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వెనుక అసలు కారణం ఏమై ఉంటుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఆర్టీఐ చట్టం అమలు చేయిస్తారో లేక ప్రత్యేక మినహాయింపు ఏమైనా కల్పిస్తారా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికే పలుమార్లు సదరు ఎంఈఓ పై పత్రికల్లో అనేక కథనాలు, ఆరోపణలు వచ్చాయి. కానీ ఆ అధికారిపై ఎలాంటి చర్యలు లేవు. ఈ నేపథ్యంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాల్సిన వారే భ్రష్టు పట్టిస్తున్నారా అనే ప్రశ్న సైతం ప్రజల్లో నెలకొంది. ఇప్పటికే మండలంలో కొందరు ఉపాధ్యాయులు సమయపాలన లేకుండా వస్తూ పోతూ ఉన్నారు. పాఠశాల సమయంలో సంతకం పెట్టుకుని మరి కొందరు బయట సెటిల్మెంట్స్ చేస్తున్నారు. ఇంకొందరైతే ప్రైవేట్ కార్యకలాపాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ బడిని రెండో వ్యాపకంగా మార్చారు. ఇదే క్రమంలో బడుల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. సర్కారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలంటే మంచి అడ్మినిస్ట్రేషన్ చేసే అధికారుల పర్యవేక్షణ అవసరం. ప్రస్తుతం విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ అధికారులది తూతూ మంత్రంగానే నడుస్తోంది. దీనితో విద్యా సంబంధిత అన్ని కార్యక్రమాలు కూడా మొక్కుబడిగా జరుగుతున్నాయి. ఈ విధంగా విద్యా ప్రమాణాలు పాటించక పోవడంతో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లుతోంది. అనునయులకు ఒక రూల్ మిగతా వారికి మరొక రూల్ విధానం కూడా



మండలంలో అమలు చేయడం జరిగింది. ఇష్టారాజ్యంగా వ్యవస్థను నడిపిస్తూ విద్యా సమాజాన్ని నాశనం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారా.. లేక పేద విద్యార్థులే కదా మనకేం మా పిల్లలు కార్పొరేట్ స్కూల్స్ లో చదువుతున్నారు కదా అని ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారా అనేది అర్థం కావడం లేదు. ఈ వ్యవహారాన్ని కలెక్టర్ మారిస్తారో.. జిల్లా విద్యాధికారి తెలుస్తారో.. ఎటుపోతే మనకేంది అని వారు కూడా భావిస్తారో తెలియదు.సమాజంలో పేదోడికి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అవసరం. దీనికోసం చాలా మంది ఉపాధ్యాయులు శాయశక్తులా ప్రయత్నం చేస్తుంటారు కానీ కొందరి స్వార్థం వల్ల వ్యవస్థకు నష్టం జరుగుతుంది.

## నూతనంగా నిర్మించిన బిరన్న గుడి, బోనాల పండుగ



**తొవ్వ, ప్రతినిధి, , ఖానాపూర్, జూలై, 02:**
రంగాపురం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో కుల దేవుడు బీరన్న గుడి నూతనంగా నిర్మించి బోనాల సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తక్కలపల్లి బాబురావు, మాచర్ల కొమ్మాలు, బుస అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బందారపు శ్రీనివాస్ గౌడ్, దేగల సదయ్య, తాళ్ల కొమ్మాలు, మజ్జిగ రవి కుల పెద్దలు కడారి ఐలయ్య, ముదురు కట్టయ్య, కడారి ఐలయ్య, కడారి నర్సయ్య, కొండే మహేష్, కడారి రామచంద్రు, కొండే నరసయ్య, అమృత కుమార్ స్వామి భక్తులు పూజారులు ఒగ్గు కథ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై మురళీధర్ రాజ్**




**తొవ్వ, కేసముద్రం, జూలై 02:**
విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. బుధవారం గిరిజన బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలు బాలికల భద్రత మత్తు పదార్థాలు, వాటి వలన జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవిష్యత్తు తమ జీవితాలను మంచి మార్గంలోమలుచుకుంటూ ఉన్నత శిఖరాలను అందుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరుతీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

**ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ మామిడాల బిక్షపతి కామ్రేడ్ మండల వెంకన్న లు డిమాండ్**




**తొవ్వ మహబూబాబాద్ ,జులై 02:**
వ్యవసారంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ మామిడాల బిక్షపతి కామ్రేడ్ మండల వెంకన్న లు డిమాండ్ చేశారు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై సమావేశ ఉద్దేశించి వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలం బిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వా%శీ% రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలలో నేటికీ ఏ ఒక్కటి పరిష్కరించ లేదని ముఖ్యంగా డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులో పేర్కొన్న విధంగా కనీస మద్దతు ధర %జ% 2ం50% ప్రకారం చట్టాన్ని తీసుకువస్తామని ఇచ్చిన హామీని బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందని రైతాంగాన్ని మరోసారి మోసం చేయడానికి భారత వ్యవసాయ నూతన మార్కెట్ చట్టాన్ని తీసుకువచ్చింద ని దీనివల్ల భారత రైతాంగాని నిలువు దోపిడీ చేసి అంబానీ ఆదాని లకు కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా ఉందని వారు ఎద్దేవా చేశారు.తెలంగాణలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇత్తనాల్ కంపెనీల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి దొరలకు పెడబడుదారు లకు వంత పాడుతున్నరని జీవో నెంబర్ 49 తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలోని ఆసిఫాబాద్ ములుగు భద్రాది కొత్తగూడెం జిల్లాలలో 339 గ్రామాలను టైగర్ జోన్ పేరుతో ఖాళీ చేయించి గ్రామాల పరిధిలో ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టెందుకు ప్రయత్నిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పంజాబ్ రాష్ట్రంలో రాణి కుటుంబానికి చెందిన 950 ఎకరాల భూమిని కోసం పేద రైతులు చేస్తున్న భూ పోరాటానిక మద్దతుగా సంఘీభావం తెలియజేసి చేయాలని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత రైతు సంఘం ముందు ఉంటుందని వారు అన్నారు సమావేశానికి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య అధ్యక్ష వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి ఉడుగుల లింగన్న బూరుగ వెంకటయ్య బట్టు నాగేశ్వరావు మైలా యాకయ్య గజ్జి లింగన్న భాను నరసింహ జిల్లా నాయకులు రామగిరి భిక్షం చిర్రా యాకయ్య బట్టు వెంకన్న దేబంగి భిక్షం పాపారావు తదితరులు పాల్గొన్నారు

## త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి లక్ష పుష్పార్చన

జగిత్యాల :
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు మంగళవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు.వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు జరుపుకుంటారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహంపెట్టివారాహిపూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## మహేశ్వరంలో మలబార్ గోల్డ్, డైమండ్ కంపెనీ



మహేశ్వరం నియోజకవర్గం.

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో ఉన్న కేసీ తండా గ్రామపంచాయతీలోని మలబార్ గోల్డ్% డైమండ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నూతనంగా నిర్మానించనున్న మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విచ్చేస్తున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించడానికి మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...

## పోక్సో కేసులో నిందితునికి 20ఏళ్ల కఠిన జైలు శిక్ష

### జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు

### కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జులై 2**



పోక్సో కేసులో నిందితునికి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర తెలిపారు. 02.07.2022 లింగంపేట్ మండలం ముస్తాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, ఎప్పటిలాగే రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించాడనీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో లేచి చూసినప్పుడు తన 14 ఏళ్ల మైనర్ కుమార్తె కనిపించలేదనీ చుట్టుపక్కల గాలించినా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో 03 నాడు లింగంపేట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారన్నారు. పరిశోధనలో భాగంగా గ్రామస్తులను విచారించగ లింగంపేట్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన అక్కరేని శ్రీకాంత్ 20 సంవత్సరాలు, గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా మైనర్ బాలికతో పరిచయం ఏర్పర్చుకున్నాడనీ ఆమెను ప్రేమిస్తున్నాను అని మాయమాటలు చెప్పి ఫోన్ నంబర్ తీసుకుని తరచుగా మాట్లాడుతూ ఆమెను వేధించినాడన్నారు. 2న రాత్రి సమయంలో బాలికకు ఫోన్ చేసి ఇంట్లో నుండి బయటకు రమ్మని చెప్పి, బైక్‌పై మేడ్చల్ జిల్లా దబిల్‌పూర్ వద్దకు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడన్నారు .బాలిక ఇంటివారు ఆమె కనిపించటలేదని లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయాన్ని తెలుసుకొని నిందితుడు తేది 06న బాలికను లింగంపేట్ పోలీస్ స్టేషన్ వద్ద వదిలి పరారయ్యాడన్నారు. కేసులో సాక్షాలను సేకరించి నేరస్తుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగిందన్నారు. సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో జిల్లా న్యాయమూర్తి వర ప్రసాద్ ని%శీ%దితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష 60,000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్పీ తెలిపారు. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ కె. శేషు, ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి ఎలారెడ్డి డిఎస్పి కె. శశాంక్ రెడ్డి, యస్ఐ కె. శ్రీకాంత్ , ప్రస్తుత ఎలారెడ్డి డిఎస్పి యస్. శ్రీనివాస్ రావు, యస్ఐ వెంకట్ రావు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాజయ్య, ఏఎస్సై రామేశ్వరు రెడ్డి, సిడిఓ సాయిలు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ



**వికారాబాద్ జులై 2**

బుధవారం రోజున నవాబుపేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 30ఏళ్ల పోరాటం ద్వారా అమలు జరుగుతుందని,వర్గీకరణ మాదిగ,మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల సమస్యల పరిష్కరణ కోసం పోరాటం చేసింది ,ఈ నెల జులై 7న ఎలకొండ గ్రామంలో జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని గట్టగల్ల ప్రశాంత్ (రాష్ట్ర కార్యదర్శి) తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారి



**నాగర్ కర్నూల్, జులై 2**

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వైద్యాధికారి ప్రియాంక, జిల్లా టీకాల అధికారి రవి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరోధక టీకాలు గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు అందుతున్నావా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవలు చేసుకోవాలని సాధారణ ప్రసవల వాళ్ళ వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఓపి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.

# క్రమం తప్పకుండా ఎత్తు బరువు కొలవాలి

### - పిల్లలకు పౌష్టికాహారం మాత్రమే అందించాలి - అధికారులకు ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్

**కామారెడ్డి,జులై 2**



అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు,గర్భిణీలకు నాణ్యతతో కూడిన పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని,జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళ శిశు అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా, శిశు సంక్షేమ శాఖ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముందు శ్యామ్, మామ్ పిల్లల శాతం అంగన్వాడీల వారీగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పౌష్టికాహారలోప పిల్లలకు ప్రత్యేక పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వారి ఎత్తు బరువులు కొలిచి వారు ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేల చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున అంగన్వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వేడి ఆహార పదార్థాలను అందించాలని అన్నారు.

అంగన్వాడి కేంద్రాలను విసిట్ చేసేటప్పుడు చిన్నారులు హాజరు శాతం తక్కువగా ఉంటుందని ఇకనుండి అంగన్వాడి కేంద్రాల్లో రిజిస్టర్ అయిన పిల్లలందరూ తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు వచ్చేలా జిల్లా సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలను విజిట్ చేయాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం మరియు వాటర్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్ మొదలగు పనుల గురించి చర్చించి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సందర్భాలలో గృహహింసకు గురైన మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందించాలని, అనాధ పిల్లల దత్తత, వివిధ సందర్భాల్లో రిస్కు చేసిన బాలలకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని, న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లో చిన్నారులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డి ఎం అండ్ హెచ్ వో చంద్రశేఖర్, ఈ ఈ పిఆర్, విద్యుత్తు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,సిడిపిఓ లు, సూపర్వైజర్లు, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగాచి పరిశ్రమ ప్రమాదంపై అధికారుల మౌనం ఎందుకు

- పరిశ్రమలో పనిచేసేది ఎంతమంది? - ఇప్పటివరకు మృతుల సంఖ్య ఎంత?
- గాయపడ్డ వారు ఎంత? - సురక్షితంగా ఉన్నది ఎంత?
- ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్న వివరాలను వెల్లడించని జిల్లా కలెక్టర్
- మంత్రులు చెప్తే కానీ నోరూ విప్పలే - గతంలోనూ ఈ పరిశ్రమలో ప్రమాదం

**సంగారెడ్డి,జులై 2**

పఠాన్ చెర్ పారిశ్రామిక వాడలోని పాషా మైలారంలో గల సింగాచి పరిశ్రమలో ఇటీవల రియాక్టర్ పేలడంతో సుమారు 42 మంది మృతి చెందినట్లు ప్రాథమికంగా తోటి కార్మికులు కుటుంబ సభ్యుల సమాచారం ద్వారా తెలుస్తుంది. కానీ అధికారులు మాత్రం కేవలం 12 మంది మాత్రమే మృతి చెందారని ప్రకటించి జిల్లా కలెక్టర్ వారికి సంబంధించిన పరిహారం చెల్లించడంతోపాటు శభాలను వారి స్వగ్రామాలకు తరలించారు. అసలు ఈ పరిశ్రమలో ఎంత మంది పనిచేస్తున్నారు...? ప్రమాదం జరిగిన సమయంలో విధులకు ఎంతమంది వచ్చారు... అందులో రెగ్యులర్ ఉద్యోగులు ఎంత మంది, కార్యాలయ సిబ్బంది ఎంతమంది అనేది రికార్డులను పరిశీలింస్తే బయటపడే అవకాశం ఉంది. కానీ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ సంబంధించిన భవనం పూర్తిగా కూలిపోవడంతో కార్మికులకు సంబంధించిన రికార్డులన్నీ బూడిద అయిపోయాయి. పరిశ్రమల షిఫ్ట్ 150 మంది కార్మికుల పనిచేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. వారితోపాటు పరిశ్రమ మేనేజర్ కార్యాలయ సిబ్బంది మరో 20 నుంచి 30 మంది వరకు ఉంటారని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. సాక్షాత్తు పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న అడిషనల్ జనరల్ మేనేజర్ సైతం ఈ ప్రమాదమును మృతి చెందడం బాధాకరం. అయినప్పటికీ ఆయనతో పాటు ఆ కార్యాలయంలో కనీసం 10 మందికి పైగానే కార్మికులు ఉంటారని తోటి ఉద్యోగులు చెబుతున్నారు. ఇప్పటివరకు అధికారులు 12 మంది చనిపోయారని ప్రకటించారు. అది కేవలం బాధిత కుటుంబాలను తప్పు దువ్వకు పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే ఎందుకు ప్రధాన కారణం. ఎందుకంటే మృతుల సంఖ్య 42 ఉంటుందని సాక్షాత్తు మార్చురులో ఉన్న మృతదేహాల సంఖ్యను పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రమాదం జరిగి మూడు రోజులైనా ప్రమాదం జరిగే రోజు ఎంత మంది విధులకు హాజరయ్యారు.... అందులో రెగ్యులర్ ఉద్యోగులు ఎంతమంది.. కాంట్రాక్ట్ కార్మికులు ఎంతమంది.. కార్యాలయ సిబ్బంది ఎంతమంది అనేది ఇప్పటివరకు తేల్చలేకపోయారు. దీన్నిబట్టి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఎంతమంది చనిపోయారు అన్నది అధికారులు గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అలా అలా కాకుంటే చనిపోయిన కుటుంబాల వారి వివరాలను ఎప్పటికప్పుడు మీడియాకు ప్రకటించేది. జిల్లా అధికార యంత్రాంగం కానీ.. పరిశ్రమ యజమాని కూడా ప్రకటించలేదు.



**మంత్రులు వచ్చేదాకా వివరాలు వెల్లడించని అధికారులు....**

పరిశ్రమల్లో ప్రమాదం జరిగిన సందర్భంలో బాధ్యతాయుతంగా స్థాయిలో ఉన్న జిల్లా కలెక్టర్ జరిగిన ప్రమాదం ఏ స్థాయిలో ఉంది... ఎంతమంది కార్మికులు పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్నారు... చనిపోయిన వారి వివరాలను... గుర్తించలేని శవాల వివరాలను కూడా బాధ్యతగా జిల్లా కలెక్టర్ ప్రకటించవలసి ఉంటుంది. కానీ మంత్రుల సిఫారసుల మేరకు కలెక్టర్ ఇంతవరకు ఎక్కడ కూడా పర్సనల్ నకు విధులకు వచ్చిన వారి సంఖ్య.. ప్రమాదంలో చనిపోయిన వారి సంఖ్య ఎంత అనేది తెలుపవలసిన బాధ్యత జిల్లా మేజిస్ట్రేట్గా ఆమెపై ఉంటుంది. కానీ జిల్లా కలెక్టర్ సైతం అధికార పక్షానికి తొలంగి అమాయక కార్మికుల ప్రాణాలను పోగొట్టుకున్నారు.

**గతంలోనూ ప్రమాదం.**

% సింగచ్చి పరిశ్రమలో జరిగిన ప్రమాదం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి ప్రమాదం జరిగి కార్మికులు మృతి చెందారని తోటి కార్మికులు ఆరోపించారు. అప్పట్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సైతం పరిశ్రమ యజమానిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తాజాగా జరిగిన సంఘటనతో అర్హత లేని వ్యక్తులతో ఆపరేటింగ్ చేయించడం వల్ల రియాక్టర్ పిలవడానికి ప్రధాన కారణమని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆరోపించారు. అర్హత ఉన్న వ్యక్తులను మాత్రమే పనిలోకి తీసుకోవాలని... ప్రతి సంవత్సరం పరిశ్రమల సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు భద్రత చర్యలు, యంత్రాల మరమ్మతులను చేయవలసిన పనులపై సూచనలు ఇస్తా ఉండాలి. కానీ మామూళ్ల మత్తులో అధికారులు మునిగిపోవడమే కాకుండా ప్రజాప్రతినిల ఒత్తిడి మేరకు పరిశ్రమలను తనిఖీ చేయకుండా వదిలేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగి అమాయక కార్మికులు మృత్యు వాత పడుతున్నారు. వారికి కోట్ల రూపాయల పరిహారం చెల్లించిన వారి కుటుంబానికి పెద్ద దిక్కులు మాత్రం తెచ్చుకోలేని పరిస్థితి. దీనిపై అధికార పక్షం కాకుండా ప్రత్యక్ష పార్టీలు సైతం ఉద్యమిస్తే కానీ కార్మికుల భద్రతకు భద్రత లేదని చెప్పవచ్చు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యక్తి గోప్యతా హక్కు ఉల్లంఘనే

### మద్రాసు హైకోర్టు స్పష్టం

**చెన్నై, జూలై 2:** ప్రజా అత్యవసర పరిస్థితి లేదా ప్రజా ప్రయోజనాల విషయంలో తప్ప ఇతరత్రా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడడం వ్యక్తి ప్రాథమిక గోప్యతా హక్కు ఉల్లంఘనేనని మద్రాస్ హైకోర్టు తేల్చి చెప్పింది. నేరాలు గుర్తించడానికి ఒక వ్యక్తి లేదా వ్యక్తుల ఫోన్ సంభాషణలు రహస్యంగా వినేందుకు అనుమతి లేదని స్పష్టం చేసింది. దేశ సార్వభౌమాధికారం, సమగ్రత, రాష్ట్ర భద్రత, విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు, తీవ్ర నేర ప్రేరేపణ వంటి వాటిని నిరోధించడం కోసం అథారిటీ సంతృప్తి చెందిన తర్వాతే ట్యాపింగ్ ఉత్తర్వులను జారీ చేయాల్సివుంటుందని స్పష్టం చేసింది. టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), టెలిగ్రాఫ్ రూల్స్ 1951లోని రూల్ 419-ఏ కింద ఒక అవినీతి కేసుకు సంబంధించి తన ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతి ఇస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఓ ప్రైవేటు కంపెనీ ఎండీ పి.కిశోర్ హైకోర్టులో వేశారు. దాని విచారణ సందర్భంగా బుధవారం న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. చట్టంలోని సెక్షన్ 5(2) పరిధిని విస్తరించాలన్న కేంద్రం వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. అంతేగాక చట్టంలోని సెక్షన్ 5(2) కింద నిర్దేశించిన లక్ష్మణ రేఖను దాటలేరని తేల్చిచెప్పింది. ప్రస్తుత కేసులో అధికారులు ట్యాపింగ్ విషయాన్ని సమీక్ష కమిటీ ముందు ఉంచలేదని, అందువల్ల నిబంధనల ఉల్లంఘన జరిగిందని పేర్కొంది. చట్టంలోని సెక్షన్ 5(2), నిబంధనలలోని నిబంధన 419-ఎ(17)ని ఉల్లంఘించి ఈ విషయాన్ని సేకరించినందున, ఆ విషయాన్ని ఏ ఉద్దేశానికైనా ఉపయోగించరాదని ఆదేశించిన ధర్మాసనం..



పిటిషనర్ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కేంద్రం గతంలో జారీ చేసిన ఉత్తర్వులను కొట్టివేసింది.

# రష్యా చమురు కొంటే 500% సుంకం

### అమెరికాలో బిల్లు.. భారత్‌పై తీవ్ర ప్రభావం



**వాషింగ్టన్, జూలై 2 :** ఉక్రెయిన్‌తో యుద్ధం తర్వాత రష్యాకు మిగిలిన అతి పెద్ద ఆదాయ వనరు చమురు. రష్యాపై ఆర్థిక ఆంక్షలు మరింత కఠినతరం చేయాలంటే ఆ దేశం నుంచి చమురు కొంటున్న దేశాలపై భారీగా సుంకాలు విధించాలంటూ అమెరికా సెనేటర్ లిండ్సే గ్రహమ్ ఒక బిల్లు తయారుచేశారు. అధ్యక్షుడు ట్రంప్ సూచనతోనే ఈ బిల్లు తయారైందని వార్తలు వెలువడుతున్నాయి. రష్యా చమురులో 70 శాతం భారత్, చైనాలే కొంటున్నాయి. అంటే గ్రహమ్ బిల్లు ప్రధానంగా ఈ రెండు దేశాలనే లక్ష్యంగా చేసుకున్నట్టు స్పష్టమవుతోంది. ఇటువంటి దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే సరుకులపై 500 శాతం సుంకం విధించాలని తన బిల్లులో ఆయన ప్రతిపాదించారు. రష్యా దగ్గర చమురు కొనడం అంటే ఉక్రెయిన్‌కు మద్దతు నిరాకరించినట్టే భావించాల్సి ఉంటుందని ఆ బిల్లులో పేర్కొన్నారు. తన బిల్లుకు ట్రంప్ మద్దతు ఇచ్చారని, దీనిపై ముందుకెళ్లడానికి ఇదే సరైన సమయమని ఆయన సూచించారని గ్రహమ్ తెలిపారు. తన బిల్లు సెనేట్‌కు ఆగస్టులో రావచ్చునని తెలిపారు. నిజానికి, 2022లో ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలవగానే ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమన్నాయి. భారత్‌కు చౌకగా చమురు ఇవ్వడానికి ఈ సమయంలో రష్యా ముందుకొచ్చింది. యుద్ధానికి ముందు భారత్‌కు ప్రపంచ దేశాల నుంచి దిగుమతి అయిన చమురు ఉత్పత్తుల్లో ఒక శాతం కంటే తక్కువగానే రష్యా నుంచి అందేవి. ఇప్పుడు ఆ పరిమాణం 40-45 శాతానికి పెరిగిపోయింది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# 17న ఢిల్లీ వెళ్లే ఒక్క రైలు కదలనివ్వం...

## బీసీలకు రిజర్వేషన్ల తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలి

### ఖమ్మంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు



**తొవ్వ ,ప్రతినిధి ,జులై 03:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిం చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ని ర్వహించాలని ఎమ్మె తెలంగాణ జాగృ తి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నా రు. బీసీ బిల్లులను ఆమోదించడానికి ఒ తిడి చేస్తే ఈ నెల 17న రైల్ రోకో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ఖమ్మం మీదు గా ఢిల్లీ వెళ్లే ఒక్క రైలు కూడా కదలకూడదని శ్రేణులకు సూ చించారు. ఇటీవల మరణించిన వైరా మాజీ ఎమ్మెల్యే మద న్లాల్ కుటుంబ సభ్యులను ఇవాళ పరామర్శించారు. అనం తరం మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఆమోదించి బిల్లును ఢిల్లీకి పంపిన కాంగ్రెస్ చేతులు దులుపుకున్నట్లుగా కనిపిస్తుందని, ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. రాష్ట్రాల నుంచే వచ్చే బిల్లులను మూడు నెలల్లోపు పరిష్కరించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లునుఆమోదించాలని కోరారు. బీసీ బిల్లును ఆమోదించేలా బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రరావు చొరవ తీసుకోవాలన్నారు. ఓ వైపు ప్రభుత్వ ఒత్తిడి, మరోవైపు బీజేపీ రాష్ట్ర నాయకుల ఒత్తిడితో పాటు మనం కూడా ఒత్తిడి చేయాలని, అప్పుడే కేంద్ర ప్ర భుత్వంపై ఒత్తిడి పెరిగి బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకుం టుందని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం ప్రజలు తిగబడే రోజులు ఖాయం..**
కాంగ్రెస్ పాలనలో రైతులు ఎవరూ సంతోషంగా లేరని, ఆ ప్రభుత్వ మోసాలను రైతులతో పాటు మిగతావర్గాల ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, హామీలను విస్మరిస్తే తిరబడే రోజు వస్తుందని కవిత హెచ్చరించారు. రైతు భరోసా నిధులు పంపిణీ చేసి ఎన్నికలకు వెళ్తామని ప్రభుత్వం అనుకుంటున్నా రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంగానే ఉన్నారన్నారు. వడ్ల కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు రైతులను వేధిస్తే జిల్లాలో ముగ్గురు మంత్రులుండి కూడా రైతులను పలకరించిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, పెన్షన్లను రూ. 4వేలు చేస్తామని అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలనిడిమాండ్ చేశారు.

## జులై 9 జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి ..

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు




**తొవ్వ ప్రతినిధి జులై 09:**
జులై 9 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మహబూబాబాద్ టూ టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం మందుల మహేందర్ అధ్యక్షతన నిర్వహించారు . దీనికీ ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాధులు శ్రీనివాస్ హాజరై పాల్గొని మాట్లాడుతూ జులై 9 నా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు మరియు సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నది ప్రజలను మతముస్కులో ముంచి ప్రజలపై అధిక బారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడులను విరమించుకోవాలని లేనిచో ప్రభుత్వము ప్రజా అగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయం ఈరోజు దేశంలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని నేడు యువత నష్టాల్లో ఉన్న వ్యవసాయం చేయడానికి ముందుకు రావడంలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంట్లో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ పేదలను ఎంతో కొంత ఆదుకుంటున్నా ఉపాధి హామీ చట్టానికి రోజురోజుకు నిధులు కోత పెడుతూ పని దినాలు తగ్గిస్తున్నదని దీనివలన గ్రామీణ పేదల ఆదాయాలలో కోతపడుతుందని అన్నారు. అందువలన ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న జులై 9 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుర్నపు సోమయ్య పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పట్టణ కమిటీ సభ్యులు బానోత్ వెంకన్న హేమ నాయక్ యమగాని వెంకన్న ఎండి రజాక్ ఎర్ర శ్రీనివాస్ లాలయ్య ఎస్కే తజ్జు తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,

### ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




**తొవ్వ ,మహబూబాబాద్ . జులై 03:**
బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు,ఆపరేషన్ ముస్కాన్-24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు,బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు,అనంతరం జులై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ -XI , అనే పోస్టర్ ను ఆవిష్కరించారు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్1098 , 112ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు ఏర్పడే వరకు అండగా వుంటా.....

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**తొవ్వ ,చంపాపేట , జులై 02:**
చంపాపేట డివిజన్ బైరామాల్ గూడ చెరువు సమీపంలోని కొంత ప్రభుత్వ స్థలంలో గత 30 సంవత్సరాల క్రితం నుంచి పక్కా ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న పేదల ఇండ్లకు ఎలాంటి ధోకా లేకుండా అండగా ఉంటామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం . పేదల ఇండ్ల కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా చేత అనేక ఆంక్షలు పెట్టి కూల్చివేస్తున్న నేపథ్యంలో తమ ఇల్లు కూడా కూల్చివేస్తారేమోనని బైరామాల్ గూడ చెరువు సమీపంలో ఉన్న పేదలు భయాందోళనకు గురవుతున్నారు. తమకు అన్యాయం జరగకుండా చూడాలని బుధవారం ఆ ఇండ్ల పేదలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విషయం తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఇండ్లు కూల్చి వేయకుండా ఉంటామని పేదలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని వారికి భరోసానిచ్చారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఆర్వో ప్లాంట్ల గోల్ మాల్ పై సీఎం ఆరా ....!

### పూర్తి సమాచారం సేకరిస్తున్న సీఎం పీఆర్వో సిబ్బంది

### భవన్ కు ఉన్నతాధికారుల బృందం....

**తొవ్వ ,ప్రతినిధి జూలు 07:**
గిరిజన సం క్షేమ శాఖ లోని విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ల నిధుల్లో అక్రమాలపై ముఖ్యమంత్రి ఆరా తీ సినట్లు సమాచారం. 'ఆర్వో ప్లాంట్లలో గోల్ మాల్'.. గిరిజన గురుకులం టెండర్లలో భారీ స్థాయిలో అవినీతి జరిగినట్టు ప్రాథమిక సమాచారం ఉన్నందున దీనిపై ముఖ్యమంత్రి స్పందించితన వ్యక్తి గత సిబ్బందిని సదరు విషయమై సమాచారం. సేకరించాలని సూచించినట్లు తెలిసింది. దీంతో రంగంలోకి దిగిన సీఎం సీపీఆర్వో టీం ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ భవన్లోని ట్రైబల్ వెల్ఫేర్ అధికార యంత్రాంగంతో వివరాలు సేకరించారు. ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖలో ఉన్నతాధికారి అక్రమాలపై అడిగి తెలు సుకున్నారు. ఈ విషయంలో పూర్తి స మాచారాన్ని అందించాలని సూచించారు. ఆ గిరిజన సంక్షేమ ఉన్నతాధికారిని వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. ప్రభుత్వం విద్యా రంగంపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టడం తో , ఎక్కడ అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నా సహించేది లేదని, ఈ విషయంలో సీరియస్ పరిణామాలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రభు త్వ స్కూళ్లతో పాటు గురుకుల వసతి గృహాలు, కాలేజీలు ఇతర సంస్థలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిం చాలని రెండు రోజుల క్రితమే సీపీఆర్వో టీం సంక్షేమ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు ప్రధానంగా గురుకుల వసతి హాస్టల్ విషయంలో అప్రమత్తంగా విద్యార్థుల ఉండాలని ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిణామాలపై సమాచారా న్ని ఇవ్వాలని ఆయా బృందం పేర్కొన్నట్లుతెలిసింది. ఈ క్రమంలోనే ట్రైబల్ వెల్ఫేర్లో వెలుగు చూసిన నిధులు అక్రమ విషయాన్ని సర్కార్తో పాటు ఉ న్నత స్థాయి అధికారుల బృందం సీరియస్ గా తీసుకున్నట్లు సమాచారం.

## తెలంగాణాలో చంద్రబాబు కోవర్టులు

### మంచిగా చెబితే ఆంధ్రోళ్లు వినరు ...

### కోవర్టుల ఇళ్లకు కరెంట్, నల్లా కనెక్షన్ కట్ చేయండి...

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అంచల వాక్యాలు



**తొవ్వ డెస్క్ :**
తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేత , జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రాంతానికి శాపంగా మారనున్న ఏపీ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలంటే తెలంగాణ ప్రభుత్వం లేఖలు రాసినంత మాత్రాన సరిపోదని, తెలంగాణలో ఉన్న చంద్రబాబు కోవర్టులను గుర్తించి వారిని సాగనంపితేనే ఆ ప్రాజెక్టు ఆగే అవకాశం ఉందని ఇది రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గుర్తించాలని సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం మోతీఘనపూర్ గ్రామంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. 'తెలంగాణలో ఏపీ సీఎం కోవర్టుల ఇండ్లకు నల్లా కలెక్షన్లు కట్ చేయండి... కరెంటు కనెక్షన్లు కట్ చేయండి.. ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒక్క రుపాయి లేకుండా వాళ్లను కట్ చేయండి.' అని ఘాటు వ్యాఖలు చేశారు. అప్పుడు కానీ వాళ్లు చంద్రబాబు వద్దకు వెళ్లి ఆయన కాళ్లు పట్టుకొని బనకచర్ల బంద్ చేయిస్తారని అభిప్రాయపడ్డారు. మంచిగా చెబితే ఆంధ్రోళ్లు వినరని, ఈ పని చేస్తే వారం రోజుల్లో బనకచర్ల బంద్ అవుతుందని చెప్పారు. తాను ఈ విషయంగా చేస్తున్న సూచనను గమనించాలని మంత్రి ఉత్తము కోరారు. ఏపీ సీఎం కోవర్టులు ఈరోజు తెలంగాణలో పెద్ద కాంట్రాక్టులన్నీ చేస్తున్నారని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, రోడ్డు కాంట్రాక్టులు, హైదరాబాద్ దందాలు కూడా వాళ్లే చేస్తున్నారన్నారు. గత ఎమ్మెల్యే మీకేం చేశారో ఆలోచించండి గత పదేళ్లలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మీ గ్రామానికి ఏం చేసారో ప్రజలు ఆలోచించుకోవాలని అనిరుథ్రెడ్డి గ్రామస్తులను కోరారు. గ్రామాన్ని అభివృద్ధి చేయకపోగా ఈ గ్రామానికి రావాల్సి న రూ.4.50 కోట్ల మాడా నిధులు మహబూబ్ నగర్ మళ్లించారని విమర్శించారు. గత ప్రభుత్వ పదేళ్ల హయాంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లయినా, రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తనకు మోతీఘన పూర్ గ్రామంతో అనుబంధం ఉందని, అందుకే అభివృద్ధి పనుల్లో ఈ గ్రామానికి ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు.

### నా బిడ్డ చావుకు వారే కారణం..

### మల్లక్కపేట గురుకుల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి పోలీసులకు విద్యార్థిని తండ్రి ఫిర్యాదు

**తొవ్వ డెస్క్**
పరకాల మండలం మల్లక్క పేట సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఏకు శ్రీవాణి (14) సోమవారం బాత్రూంలో చున్నీతో ఉరేసు కుని ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. మృతురాలి తండ్రి ఏకు ఈశ్వర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన బిడ్డ చావుకు గురుకుల ప్రిన్సిపాల్ కృష్ణ కుమారి, హౌస్ మాస్టర్ మీరాబాయి, పీఈడీపీఈటీ అసిస్టెంట్ కేర్ టేకర్,పాఠశాల స్వీపింగ్, శానిటేషన్ కాంట్రాక్టర్ కారణమని, వారందరిపై చట్టరిత్యా చర్యలు తీసుకుని శిక్షించాలని పేర్కొన్నారు. మృతురాలి తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పరకాల సీఐ క్రాంతికుమార్ తెలిపారు

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వర్గ పోరు.....

# ప్రతి నియోజకవర్గంలోను ఇదే తీరు

తొవ్వ స్థానిక ఎన్నికల ప్రత్యేకం

## ఓరుగల్లు లో రసవత్తరంగా మరీనా కొండా రాజకీయం






**తొవ్వ ,ప్రతినిధి ,జులై 01:**
పంచాయతీ ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది. తామే ఒరిజనల్ కాంగ్రెస్ అని, వచ్చిన వారు వలస కాంగ్రెస్ నేతలు అన్న బేధాప్రాయాన్ని పాత కాంగ్రెస్ నేతలు తెస్తున్నారు. ముఖ్యంగా ఓరుగల్లు జిల్లాలో కొండా ఏకంగా స్టేజ్ మీదకు వచ్చి సొంత నాయకుల మీద కారాలు మిరియాలు నూరుతున్నారు ఈ దశలో పంచాయతీ ఏకంగా ఏఐసీసీకి వెళ్ళింది ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకోవడానికి అటు వలస నేతలు, ఇటు ఒరిజినల్ నేతలు ఇప్పటి నుంచే పార్టీ పెద్దలపై తమ వారికే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా రెండు వర్గాల నుంచి వస్తోన్న డిమాండ్లతో హస్తం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ గొడవలు ఇలానే ముదిరితే పంచాయతీ ఎన్నికల్లో గెలుపుపై ప్రభావం చూపుతాయని ఆందోళన చెందుతున్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఈ వర్గ పోరులో ఉన్నసమస్య ఏంటంటే పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో తమ బలం చూపించడం ద్వారా హైకమాండ్ మనసు గెల్చుకోవడం,తద్వారా తమ రాజకీయ భవిష్యతుకు మరిన్ని పెద్ద అవకాశాలు సృష్టించుకోవచ్చని ఆలోచిస్తున్నారు. ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలాని చూస్తున్నారు. ఇక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేతిలో దురదృష్టవశాత్తు శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయినా, తమ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఆనందంలో ఓడిపోయిన అభ్యర్థులు ఉన్నారు. ఆ ఆనందానికి గండి కొడతూ, తమపైన గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో పాత నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ చేరికలు తమ రాజకీయ భవిష్యత్తును సమాధి చేస్తుందన్న ఆందోళనలో ఉన్నారు. వలస నేతలు వచ్చి పోతారని, తాము ఒరిజినల్ కాంగ్రెస్ నేతలమని, తమకు ప్రాధాన్యత లేకపోతే ఎలాగని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో లేకపోయినా నమ్మి తాము ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో ఉంటే ఇప్పుడు తమ భవిష్యత్తును నాశనం చేస్తారా అని పాత నేతలు అంటున్నారు. ఇలా రెండు వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకునేలా, తమను నమ్ముకున్న వారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ ను పార్టీ పెద్దల ఎదుటకు తెస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరిన నియోజకవర్గల్లో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ వలస కాంగ్రెస్ నేతలు అన్న రీతిలో చీలికలు వచ్చాయి. కొత్త నేతల రాకను, పాత నేతలు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

**జగిత్యాలలో సంజయ్ వర్సెస్ జీవన్ రెడ్డి...**



జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ ఆపార్టీ సినియర్ నేత జీవన్ రెడ్డి మధ్య తీవ్రమైన విభేధాలు ఉన్నాయి. ఇటీవలే నియోజవర్గంలో వెలసిన ఫ్లెక్సీలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి ఫోటోలు ప్రముఖంగా పెట్టి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటో పెట్టకపోవడం పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలోనే తాము ఒరిజినల్ కాంగ్రెస్ అని బ్యానర్లు జీవన్ రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంజయ్ వర్గానికి ప్రాధాన్యత ఇస్తే, తాము తిరుగుబాటు చేస్తామని జీవన్ రెడ్డి వర్గీయులు ఇప్పటికే హెచ్చరికలు పంపుతున్నారు.

స్టేషన్ ఘన్పూర్ లో కడియం వర్సెస్ కొండా ....

స్టేషన్ ఘన్పూర్ లోను వర్గ విబేధాలు చోటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లాలో పట్టును విడవ కూడదని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి చేరిన కడియం శ్రీహరి తన పట్టును కోల్పోకూడదని భావిస్తున్నారు. ఇలా రెండు వర్గాల మధ్య పోరు నడుస్తోంది. కడియం రాకను కొండా మురళి రాజకీ అవకాశవాదంగా అభివర్ణించారు. ఇక మంత్రి కొండా సురేఖ తాను మంత్రి కావడాన్ని కడియం జీర్ణించుకోలేకపోతున్నారని బహిరంగంగానే వ్యాఖ్యానించడం సంచలం సృష్టించింది. ఇలా రెండు వర్గాలు స్టేషన్ ఘన్పూర్ లో తమ రాజకీయ బలాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశాలు ఇప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభించారు. రానున్న రోజుల్లో అంతర్గత పోరు ఎక్కడికి దారి తీస్తుందా అన్న ఆందోళనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.

**గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల వర్సెస్ జెడ్పీ ఛైర్మన్ సరిత....**

బీఆర్ఎస్ నుంచి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హస్తం పార్టీలో చేరికతో , జెడ్పీ ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మధ్య వర్గ పోరు ప్రారంభమైంది. కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి సమక్షంలోనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, సరితకు మద్దతు ఇస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఉద్దేశపూర్వకంగానే అధికార కార్యక్రమాలకు జెడ్పీ ఛైర్మన్ సరితను పిలవడం లేదని మల్లు రవి ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని వ్యతిరేకిస్తూ జెడ్పీ ఛైర్మన్ సరిత వర్గం రాజకీయాలు చేస్తోంది. ఇలా రెండు వర్గాలు ఇక్కడ తయారయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో ఎవరి వర్గం వారు వారి అనుచరులకు పంచాయతీ ఎన్నికల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.

**పతాన్ చెరులో గూడెం వర్సెస్ నీలం అండ్ కతారి...**

పతాన్ చెరు నియోజవర్గం విషయానికి వస్తే ఇక్కడ మూడు వర్గాల మధ్య విబేధాలున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు,కతారి శ్రీనివాస్ గౌడ్ మధ్య మొదటి నుంచి విబేధాలున్నాయి. పార్టీ అవకాశాల కోసం ఇద్దరు ప్రయత్నిస్తున్నవారే. ఇలాంటి సందర్భంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో పతాన్ చెరులో ఇప్పుడు మూడు వర్గాలయ్యాయి. అయితే నీలం మధు, కతారి శ్రీనివాస్ గౌడ్ మహిపాల్ రెడ్డి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక కతారి అనుచరులు అయితే ఒక అడుగు ముందుకేసి మహిపాల్ రెడ్డి కార్యాలయంపై దాడి చేశారు. అక్కడి ఫర్నీచర్, కుర్చీలను ధ్వంసం చేశారు. ఈ మూడు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. తమ అనుచరులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇప్పించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మూడు వర్గాలను సయోధ్య కుదర్చడం అంత సులువేమి కాదని తెలుస్తోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం.




**భద్రాచలంలో తెల్లం వర్సెస్ పొదెం....**

భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయన వర్గం తెల్లం వెంకట్రావుకు వ్యతిరేక వర్గంగా ఏర్పడింది. ఇరు నేతలు నియోజకవర్గ పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకోనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ వర్గం వారికి న్యాయం చేయాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు.

**బాన్సువాడలో పోచారం వర్సెస్ ఎనుగు రవీందర్ రెడ్డి...**

బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కాంగ్రెస్ లో అంతకు ముందు బీజేపీ నుంచి చేరిన ఎనుగు రవీందర్ రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. పోచారం ఎమ్మెల్యేగా ఉండగా, ఎనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జిగా ఉన్నారు. పోచారం చేరిక సమయంలోనే ఎనుగు రవీందర్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ఆ తర్వాత కూడా ఆయన పోచారం పై పలు అవినీతి ఆరోపణలు బహిరంగంగానే చేయడం జరిగింది. ఇలా రెండు వర్గాలు ఈ స్థానిస సంస్థల ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**చేవెళ్లలో కాలే వర్సెస్ భీం....**

చెవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కాలే యాదయ్య కాంగ్రెస్ లో చేరడంతో అక్కడ పాత నేతలతో వర్గ పోరు మొదలైంది. అక్కడ బలమైన కాంగ్రెస్ నేతగా ఉన్న భీం భరత్ వర్గం కాలే యాదయ్య తీరును వ్యతిరేకిస్తోంది. కాలే యాదయ్య ను పార్టీలోకి తీసుకోవడం వల్ల పాత నేతలకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. పాత నేతలను పక్కన పెట్టి తమ అనుచరలకే కాలే యాదయ్య ప్రాధాన్యత ఇస్తున్నారని భీం భరత్ వర్గం ఆరోపిస్తుంది. వలస వచ్చిన నేతలకు కాకుండా, పార్టీని నమ్ముకున్న విధేయులకు స్థానిక సంస్థల్లో టికెట్ ఇవ్వాలని భరత్ వర్గం డిమాండ్ చేస్తుంటే, పార్టీని నమ్ముకుని వచ్చిన తమకు అన్యాయం చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే వర్గం వాధిస్తోంది.

**మహబూబాబాద్ , బలరాం వర్సెస్ మురళి నాయక్ .....**

మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ అది నుంచి నిప్పు ఉప్పు లనే ఉండేవారు టికెట్ విషయంలో కూడా ఎంపీ బలరాం ఎమ్మెల్యే మురళి నాయాక్ లు ఇద్దరు గట్టిగ ట్రై చేశారు కానీ ఎమ్మెల్యే గా మురళి కి టికెట్ ఇచ్చి ఆయను ఎమ్మెల్యే గా బలరాం కు ఎంపీ టికెట్ ఇచ్చి ఆయన్ను ఎంపీ గా కాంగ్రెస్ గెలిపించుకున్న వర్గపోరు మాత్రం తగ్గలేదు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేసిన ఇరువురు నేతల అనుచరులు ఎవరికివారే అనే రీతిలో వ్యవహరిస్తన్నారు , ఇలా ఉండగా కాంగ్రెస్ స్థానిక ఎన్నికలో ప్రతి గ్రామాలో ఇద్దరు అధికార పార్టీ సర్పంచులకు పోటీ చేసే అవకాశం లేకపోలేదు ఇలా తెలంగాణ కాంగ్రెస్ లో

బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యే లు మరోచోట కాంగ్రెస్ లోనే వున్నా నేతల గూడుపుఠాణీలతో నియోజకవర్గాల్లో అంతర్గత పోరు నడుస్తోంది. ఇలా వర్గాల మధ్య సయోధ్య కుదర్చడం, రెండు వర్గాలకు న్యాయం జరిగేలా స్థానిక సంస్థల్లో వారు సూచించిన వారికి అవకాశాలు ఇవ్వడం కత్తిమీద సామే. ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినా మరో వర్గం నుంచి సహాయ నిరాకరణ తప్పదు. ఇది స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎన్నికల నాటికి ఈ పరిస్థితులను ఎలా మార్చుతారన్నది అటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు, సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ లాంటిదేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.